ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 18-7-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూములు సేకరించి , రెండేళ్లలోగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. రాష్ట్రంలోని అన్ని జల విద్యుత్ కేంద్రాల యూనిట్లను వినియోగంలోకి తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

3. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే తమకు అభ్యంతరం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

4. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగులలోపే ఉండాలని, నిబంధనలు దాటితే పథకం వర్తించదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 18-7-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూములు సేకరించి , రెండేళ్లలోగా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2. రాష్ట్రంలోని అన్ని జల విద్యుత్ కేంద్రాల యూనిట్లను వినియోగంలోకి తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

3. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే తమకు అభ్యంతరం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

4. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగులలోపే ఉండాలని, నిబంధనలు దాటితే పథకం వర్తించదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**సీఎం-రేవంత్**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు ఈ డిసెంబర్‌లోగా భూములు సేకరించి , రెండేళ్లలోగా వాటిని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈరోజు కొల్లాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పాలమూరు ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.

(బైట్ సీఎం)

(డెస్క్)

**నల్లగొండ - విద్యుత్ శాఖ పై ఉప ముఖ్యమంత్రి**

రాష్ట్రంలోని అన్ని జల విద్యుత్ కేంద్రాల యూనిట్లను వినియోగంలోకి తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ మధ్యాహ్నం నల్గొండ జిల్లా , నాగార్జునసాగర్‌లోని జెన్‌కో పవర్‌హౌస్‌ను సందర్శించారు. అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... నిర్దేశించిన సమయంలోగా అన్ని ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగిందని , పెరుగుతున్న

డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్‌ను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు.

(పీటీసీ, నల్లగొండ)

**బీసీ రిజర్వేషన్లు - బండి సంజయ్**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే తమకు అభ్యంతరం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే ఇవ్వాలని, ముస్లింలకు కాదని ఆయన డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలు 12 శాతం ఉన్నారని , ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈబీసీ రిజర్వేషన్లలో వాళ్లు పూర్తిగా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. 521 కోట్ల రూపాయాలతో కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే కోచ్ వాగన్ ఫ్యాక్టరీతో హనుమకొండ , కాజీపేట, భూపాలపల్లి, వరంగల్, జనగామ జిల్లాల యువతకు ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. బనకచర్ల వివాదంలో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు తమ సొంత ఎజెండాలను కేంద్రం ముందు పెట్టారని , కేంద్రం దీనిపై పూర్తి అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

(సౌండ్ బైట్ బండి సంజయ్)

(పీటీసీ, జనగామ)

**పొన్నం ప్రభాకర్ - హనుమకొండ**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగులలోపే ఉండాలని , నిబంధనలు దాటితే పథకం వర్తించదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈరోజు హనుమకొండలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు , కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు , స్టీల్ బ్యాంక్ కిట్లు , ఇందిరమ్మ ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు పొందాలంటే లబ్ధిదారులు నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

(సౌండ్ బైట్ – పొన్నం ప్రభాకర్)

(పీటీసీ, హనుమకొండ)

**ఆయిల్ ఫామ్ -సీతక్క**

ఆయిల్ పామ్ పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించి మంచి లాభాలు పొందాలని మంత్రి సీతక్క అన్నారు. ఈరోజు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో జిల్లాలోనే మొదటి సారిగా కోతకు వచ్చిన ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు. అనంతరం సదరు రైతుకు చెక్కును అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని అన్నారు. ములుగు జిల్లాలోత్వరలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కానుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

ఆయిల్ పామ్ పంటలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను కూడా అందిస్తున్నదని సీతక్క పేర్కొన్నారు.

(సౌండ్ బైట్-మంత్రి సీతక్క)

(పీటీసీ, ములుగు)

**తుమ్మల-ఎరువులు**

రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని , వ్యవసాయానికి అవసరమైనవన్నీ రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఈరోజు ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ , రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నివారించేందుకు ముందుగానే ఎరువులను సిద్ధం చేసినట్లు చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన గోదావరి , కృష్ణా జలాల విషయంలో కేంద్రంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.
(పీటీసీ, ఖమ్మం)

**అశ్వినీ వైష్ణవ్**

కేంద్ర రైల్వే , సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ రెండు రోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈరోజు హైదరాబాద్ చేరుకున్నారు. రైల్వే , సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈరోజు హైదరాబాద్‌లోని కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ 85వ వార్షికోత్సవంలో మంత్రి పాల్గొంటారు. రేపు ఐఐటీ హైదరాబాద్ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. అనంతరం కాజీపేటలోని రైల్ తయారీ యూనిట్ సందర్శిస్తారు.

సాయంత్రం కాచిగూడ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ - జోధ్‌పూర్ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తారు.

(డెస్క్)

**సిరిసిల్ల-కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మహిళలు వ్యాపారంలో రాణించాలని కోరారు. ఇందిరా మహిళా సంబరాల్లో ' భాగంగా, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ప్రారంభించారు. మహిళా సంఘాలు ఇలాంటి దుకాణాలు నిర్వహించడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి అని తెలిపారు.

(సౌండ్ బైట్-కలెక్టర్)

(పీటీసీ, సిరిసిల్ల)

**మెదక్- బీజేపీ రాంచందర్ రావు**

కేంద్ర ప్రభుత్వం 12 లక్షల కోట్ల నిధులు కేటాయించినా రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ రోజు మెదక్ జిల్లాలో పర్యటించిన రామచందర్ రావు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి , పారదర్శకత పెరుగుతాయని చెప్పారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాజీనామా చేసి , ఒక బీసీని ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేశారు.
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని చెప్పారు.
(పీటీసీ మెదక్)

**భద్రాద్రి కొత్తగూడెం-పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఐటీడీఏ గిరిజన భవన్ లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు , వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

(పీటీసీ, కొత్తగూడెం)

ఆసిఫాబాద్ - వికలాంగుల ఉపకరణాలు

ఆసిఫాబాద్ జిల్లాలో వికలాంగులకు ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ , అదనపు కలెక్టర్ దీపక్ తివారి కలెక్టరేట్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తున్న చేసుకున్న 77 మందిలో 57 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

వాతావరణం

హైదరాబాద్ ఈ సాయంత్రం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలు చోట్ల భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి ప్రజలు , వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వరంగల్, మహబూబాబాద్, యాదాద్రి, ఉమ్మడి నల్గొండ , నాగర్‌కర్నూల్, హనుమకొండ, వరంగల్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో రెండు రోజుల పాటు భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

కాళేశ్వరం-వినోద్ కుమార్

కాళేశ్వరం ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్ ఆరోపించారు.కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి ప్రస్తుతం 82 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని , మోటార్ ఆన్ చేస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే రైతులకు నీరందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

(పిటిసి, కరీంనగర్)

రామగుండం-ఎమ్మెల్యే

ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం  క్రుషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు  ఈ రోజు రామగుండంలో సింగరేణి నిధులతో చేపట్టిన రోడ్డు పనులను ప్రారంభించారు. సింగరేణి నిధుల వినియోగంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే , పారదర్శకతతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

(పీటీసీ, పెద్దపల్లి)

జనగామ-ఎర్రబెల్లి

జనగామ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో చెరువులు , చెక్‌డ్యామ్‌లను దేవాదుల కాలువల ద్వారా వెంటనే నింపాలని మాజీ మంత్రి , బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. ఈరోజు దేవరుప్పుల మండలం మాదారం గ్రామం నుంచి రైతులు , బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఎండిపోయిన చెరువులు , చెక్‌డ్యామ్‌లను పరిశీలించారు. ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, వెంటనే దేవాదుల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

(పీటీసీ, జనగామ)

సంగారెడ్డి జిల్లా –డిజిటల్ సర్వే

సంగారెడ్డి జిల్లాలో డిజిటల్ భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని  కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం, సాహేద్

నగర్ గ్రామంలోజరుగుతున్న డిజిటల్ రీసర్వేను కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారానికే డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

(పీటీసీ, సంగారెడ్డి)

వేములవాడ-రోడ్డు విస్తరణ

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో రహదారి విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు పూర్తి పరిహారం ఇవ్వకుండానే కూల్చివేయడం సరికాదని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్య అని ఆరోపించారు.

(పీటీసీ, సిరిసిల్ల)

పోచారం-సీఎంఆర్ఎఫ్

ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంతో నిరుపేదలకు , అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎంతో మేలు కలుగుతుందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ రోజు బాన్సువాడ నియోజకవర్గంలోని 66 మంది బాధిత లబ్ధిదారులకు దాదాపు 23 లక్షల రూపాయాల విలువైన CMRF చెక్కులను పంపిణీ చేశారు.

(PTC – కామారెడ్డి)

క్షయ- రాజన్న సిరిసిల్ల జిల్లా

రెండు వారాలకు మించి దగ్గు , తెమడతో బాధపడేవారు వెంటనే క్షయవ్యాధి-టీబీ పరీక్షలు చేయించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఎస్. రజిత ప్రజలకు సూచించారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం విజయవంతం కోసం సిరిసిల్ల లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. (పీటీసీ, సిరిసిల్ల)

సంగారెడ్డి –ఇందిరమ్మ ఇల్లు

సంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ పీ ప్రావిణ్య సూచించారు. ఈ రోజు వట్టిపల్లి మండలం , దేవనూరు గ్రామంలో నిర్మాణంలో వున్న ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. స్వయం సహాయక బృందాలలో ఉన్న లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

(పీటీసీ, సంగారెడ్డి)

జనగామ-కడియం శ్రీహరి

మహిళా స్వయం సహాయక సంఘాలు కేవలం స్వయం ఉపాధితో ఆగిపోకుండా సంపద సృష్టించే స్థాయికి ఎదగాలని జనగామ జిల్లా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో భాగంగా 5వేల 682 స్వయం సహాయక సంఘాలకు 17.36 కోట్ల రూపాయాలను వడ్డీలేని రుణాలను, 397 సంఘాలకు 44.29 కోట్ల రూపాయల బ్యాంక్ లింకేజి రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

(పీటీసీ, జనగామ)